భవిత బంగారుమయం

- దివ్యాంగ విద్యార్థుల కోసం భవిత కేంద్రాలు
- ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు, యంత్ర పరికరాలు
- సేవలపై ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

పెద్దాపురం: పుట్టుకతోనే ఏదో ఒక లోపంతో ఉన్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలు దివ్యాంగులకు ఆసరగా నిలుస్తున్నాయి. శారీరకంగా మానసికంగా బాధపడుతున్న ఈ చిన్నారుల భవితను బంగారుమయం చేస్తోంది. విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు అందరితో సమానంగా జీవించేలా భవిత కేంద్రాలు భరోసానిస్తున్నాయి.

భవిత కేంద్రాల్లో శిక్షణ ఇలా

నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ ప్రత్యేక అవరాలు కలిగిన సుమారు 30 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి సోమవారం నుంచి శుక్రవారం వరకు ఫిజియోథెరపీ శిక్షణ ఇస్తున్నారు. మంద బుద్ధి, దృష్టి, వినికిడి లోపాలు కలిగిన విద్యార్థులకు స్పీచ్‌థెరపీ, బ్రెయిలీ శిక్షణతో జీవితం అందిపుచ్చుకునేలా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి గురువారం ప్రత్యేక ఫిజియోథెరపీ శిక్షణ ఇస్తున్నారు. అడుగు తీసి అడుగు వేయలేని చిన్నారులందరి నడక నేర్పించడం తమ కాళ్లపై తాము నడిచేలా శిక్షణ ఇస్తున్నారు. ఐఈఆర్‌పీ (ఇంక్లూజీవ్ ఎడ్యూకేషన్ రిసోర్స్‌పర్సన్)లను చిన్నారుల ఇంటికి వెళ్లి ఫిజియోథెరపీ చేసేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. మాటలు రాని వారికి స్పీచ్‌థెరఫీ ద్వారా శిక్షణ ఇచ్చి మాటలు వచ్చేలా చేస్తుండడంతో భవిత సేవలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పెద్దాపురం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఈఓలు (ఫైల్)

రాయితీలు ఇలా..

భవితా కేంద్రాల్లో చిన్నారుల కోసం ప్రభుత్వం పలు రాయితీలు అమలు చేస్తోంది. కేంద్రానికి వచ్చేందుకు రావాణా ఖర్చులు కింద ప్రతి నెలా రూ.300 ఇస్తోంది. వారికి భద్రతగా వచ్చే తల్లిదండ్రులకు రూ.250 చొప్పు న రాయితీ అందిస్తోంది. వారి అవసరమైన పరికరాలు, ఆట వస్తువులను అందజేస్తోంది. మధ్యాహ్న భోజనం, దుస్తులు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు తదితర వస్తువులను ప్రభుత్వమే సమకూరుస్తోంది. అవపరమైన చిన్నారులకు శస్త్ర చికిత్సలను చేయిస్తున్నారు.

చాలా వరకు నయమైంది



మా అబ్బాయి జగదీష్ పుట్టక నుంచే మూగ, చెవిటి. భవిత కేంద్రంలో స్పీచ్ ఫిజియోథెరపీ చేయించాం. గత నాలుగేళ్లుగా భవిత కేంద్రానికి తీసుకెళుతున్నాను. ఫిజియోథెరపీ ద్వారా శిక్షణ ఇచ్చారు. దీనివల్ల చాలా వరకు నయమైంది.

– **పల్ల లలిత**, కట్టమూరు, విద్యార్థి తల్లి, కట్టమూరు, పెద్దాపురం మండలం

చిన్నారుల్లో మార్పే లక్ష్యం



విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల్లో మార్పే లక్ష్యంగా పని చేస్తున్నాం. సాటి విద్యార్థుల్లా వారు కూడా ఉండాలని శిక్షణ ఇస్తున్నాం. పాఠశాలలో చేరిన వారి మానసిక పరిస్థితిని అంచనా వేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

– **బి.దుర్గాప్రసాద్‌రెడ్డి,** ఐఈఆర్‌టీ ఉపాధ్యాయుడు, పెద్దాపురం

ఉపాధి పనులు వేగవంతం చేయాలి



గొల్లప్రోలు మండలంలో పశువుల షెడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి

కొత్తపల్లి: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. గొల్లప్రోలు మండలంలో సీసీ రోడ్లు, పశువుల షెడ్ల నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అపరాల సాగుపై రైతులకు అవగాహన

కొత్తపల్లి: గొల్లప్రోలు మండలం ఎ.విజయనగరం, దుర్గాడ గ్రామాల్లో రైతులకు శనివారం అపరాల సాగుపై పిఠాపురం ఏడీ స్వాతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. పెరస, మినుము సాగు, పంట రక్షణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సీతారామశర్మ వివరించారు. విత్తన మోతాదు, విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. కేజీ విత్తనాలకు 5 గ్రాముల ఇమ్మీడా క్లోపిడ్ కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ, వ్యవసాయ సహాయకులు లక్ష్మీరెడ్డి, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలు మండలంలో అపరాల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గోతుల పూడ్చివేత



కాకినాడ రోడ్డులో వీకే రాయపురం నుంచి గోతులు పూడ్చే పనులు

సామర్లకోట: స్థానిక కాకినాడ రోడ్డులో గోతులు పూడ్చే పనులను ఆర్‌అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. శుక్రవారం 'సాక్షి'లో ప్రమాదాల రహదారి అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సామర్లకోట–కాకినాడ రోడ్డులో వీకే రాయపురం నుంచి మాధవపట్నం శివారు వరకూ రోడ్డు అడుగు అడుగునా గోతులతో నిండిపోయింది. దాంతో ఈ రోడ్డులో ప్రతిరోజు అనేక మంది గోతుల్లో పడి గాయపడుతున్నారు. ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. ఈ సంఘటనను ఆర్‌అండ్‌బీ అధికారులే అంగీకరించారు. ఈ సంఘటనలపై సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమవడంతో గోతులు పూడ్చే పనులను శనివారం ప్రారంభించారు. వీకే రాయపురం–మాధవపట్నం మధ్యలో గోతులు వేసిన పెద్ద రాళ్లను తొలగించి ఆ ప్రదేశంలో గొయ్యిని పూడ్చేలా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. గోతులు పూడ్చే పనులు ప్రారంభించడంతో చిన్న వాహనచోదకులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పూడికతీత పనుల పరిశీలన

సామర్లకోట: పట్టణ పరిధిలోని మఠంసెంటర్‌లో జరుగుతున్న పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య శనివారం పరిశీలించారు. మఠంసెంటర్‌లోని డ్రైనులో పూడిగ సుమారు 25 సంవత్సరాల నుంచి తొలగించకపోవడంతో కూరగాయల మార్కెట్ రోడ్డు వర్షాలకు తరచూ ముంపునకు గురి అవుతోంది. దాంతో మఠంసెంటర్‌లో డ్రైనుపై ఉన్న శ్లాబ్‌లను తొలగించి పూడిగ తీత పనులు చేస్తున్నారు. మఠంసెంటర్‌లో పొట్టి శ్రీరాములు పార్కు ఎదురుగా ఉన్న సామర్లకోట–పెద్దాపురం రోడ్డులో ఉన్న కల్వర్టు దిగువ బాగంలో పూర్తిగా పూడిగను మనుష్యుల సహాయంతో తొలగించాలని కాంట్రాక్టరుకు కమిషనర్ తెలిపారు. పొక్లెయిన్‌తో పూడిగ తీత జరిగే సమయంలో డ్రైనులో ఉండే పైపులైన్‌ను గమనించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. కౌన్సిలర్ బలుసు వాసు, కాంట్రాక్టరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో పూడిక తీత పనులను పరిశీలించిన కమిషనర్ శ్రీవిద్య

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

కొత్తపల్లి: గ్రామల్లోని సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ చిన్నారావు అన్నారు. మండలంలోని యండలపల్లిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సదస్సులు ముగిశాయన్నారు. ఇప్పటివరకూ సదస్సులకు 200లకు పైగా దరఖాస్తులు అందినట్లు తెలిపారు. సదస్సుల్లో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి బ్రెయిలీ లిపి దోహదం

- డీవైఈఓ వెంకటేశ్వరరావు

సామర్లకోట: బ్రెయిలీ లిపి దివ్యాంగుల విద్యార్థులు విద్య నేర్చుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని కాకినాడ ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందు చూపుతో ఆయన తయారు చేసిన లిపితో దివ్యాంగుల విద్య అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. ఎంతో మంది అంధులు ఉన్న చదువులలో మంచి స్థానం సంపాదించడానికి ఆయన లిపి కారణమని కొనియాడారు. విద్యార్థుల కోసం సమగ్ర శిక్ష అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వై శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, భవత కేంద్రం ఉపాధ్యాయులు అనిత, పద్మ పాల్గొన్నారు.



గొల్లప్రోలులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు

కొత్తపల్లి: బ్రెయిల్ లిపి అంధుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని హైస్కూల్ హెచ్‌ఎం ప్రేమ కుమారి అన్నారు. గొల్లప్రోలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. తొలుత లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రపంచంలో అంధులకు జ్ఞానకవాటాలను ప్రసాదించిన మహనీయులు లూయి బ్రెయిలీ అని కొనియాడారు. కార్యక్రమంలో గిరిప్రసాద్, రాజేష్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆశా స్వప్నం లూయిస్ బ్రెయిలీ

పెద్దాపురం: అంధుల ఆశా స్వప్నం లూయిస్ బ్రెయిలీ అని వీబీబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కె.సత్యనారాయణ (ఎన్ఆర్ఐ న్యూజిలాండ్), శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల నిర్వాహకులు రాయవరపు వీరబాబు అన్నారు. మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో లూయిస్ బ్రెయిల్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడేతూ లూయీ సేవలను కొనియాడారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులచే బ్రెయిల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ వేణు, బాబి, చంటి, శివ, అప్పలరాజు, శ్రీనివాస్, సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు.




శాంతివర్ధనలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు



సామర్లకోటలో లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన డీవైఈఓ, ఎంఈఓలు

క్లుప్తంగా

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



సామర్లకోటలోని పంచారామ క్షేత్రంలో స్వామి వారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలోని బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామ భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ధనుర్మాసం పంచమిని పురస్కరించుకుని స్వామి వారికి అభిషేకాలు, పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం, సాయంత్రం ప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు వేమూరి సోమేశ్వర శర్మ, అల్లకి రాజ్‌గోపాల్, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, చెరుకూరి రాంబాబు, సన్నిదిరాజు వెంకన్నలు పూజా కార్యక్రమాలు చేశారు.

ఇందిరాప్రియదర్శినికి సావిత్రీబాయి పూలే పురస్కారం



హైదరాబాద్‌లో పురస్కారం అందుకున్న ఇందిరా ప్రియదర్శిని

సామర్లకోట: స్థానిక మున్సిపాలిటికి చెందిన సామాజిక సేవకురాలు సోడిశెట్టి ఇందిరా ప్రియదర్శినికి సావిత్రీబాయి పూలే పురస్కారం లభించింది. ఈ మేరకు ఆమె శనివారం ఆ వివరాలు తెలియజేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన సావిత్రీబాయి పూలే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రబారతిలో పురస్కారం అందజేశారని తెలిపారు. సావిత్రీబాయి పూలే పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యతపు పెంచిందని చెప్పారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి



సామర్లకోటలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజప్ప

సామర్లకోట: పెద్దాపురం నియోజకవర్గాన్ని ఐదేళ్లలో పూర్తిగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక నీలమ్మ చెరువు గట్టుపై రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోడా చైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ గోకిన సునేత్రదేవి, కమిషనర్ ఎ.శ్రీవిద్య, డీఈ కె.శశిధర్, ఏఈ రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, నమ్మి శ్రీనివాసు, జనసేన పట్టణ అధ్యక్షుడు సరోజ్ వాసు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

బోట్‌క్లబ్: స్థానిక ఐటీఐ ప్రాంగణంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాకినాడ ఉమెన్స్ కళాశాల విద్యార్థులు జానపద, గిరిజన సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఈ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీరమణి ఆధ్వర్యంలో చేసిన ఈ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది విద్యార్థులతో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నృత్యాలు చేశారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సందడి



రైతుల వేషదారణలో కూరగాయలు విక్రయిస్తున్న చిన్నారులు

సామర్లకోట: అంగన్‌వాడీ కేంద్రాలల్లో చిన్నారులకు సంక్రాంతి ప్రాధాన్యతను వివరిస్తూ వారిలో ఆనందం నింపే కార్యక్రమాలు ప్రారంభించారు. స్థానిక సత్యనారాయణపురంలో అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులతో రైతులు వేషధారణలు వేయించి వారు సంక్రాంతిని పురస్కరించుకొని కూరగాయలు విక్రయించే విధానాన్ని ప్రదర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

సామర్లకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ సైపుల్లా, వి.కొండలరావు తెలిపారు. ఈశిబిరంలో బీపీ, సుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు చేస్తారన్నారు.డాక్టర్లు మహోన్నత్, మాధురి వైద్య సేవలందిస్తారని చెప్పారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేనరిక వివాహాలపై అవగాహన

కొత్తపల్లి: మండలంలోని శ్రీరాంపురం, పొన్నాడ శివారు కోనపాపపేటలో శనివారం నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మేనరిక వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత ద్వారా బాల్య, మేనరిక వివాహాల వలన తలెత్తే సమస్యలను వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు సౌజన్య, రిత్యాశర్మ మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు కళాజాత ద్వారా బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీరాంపురంలో కళాజాతా ద్వారా అవగాహన కల్పిస్తున్న కళాకారులు

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55